[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] లక్ష్మీనరసింహారావు పంతులుగారు

[illegible] పంతులుగారు.

[illegible] లక్ష్మీనరసింహారావు పంతులుగారు,

[illegible] సంపాదకులు.

[illegible]

మద్రాసు, [illegible]

[illegible]

[illegible]

[illegible]

శ్రీ[illegible]గ్రంథమాల.
అనుబంధము 9.

చెలికాని లచ్చారావుగారు,
సంపాదకుఁడు.



బద్దినీతులు.

(నీతిసారముక్తావళి.)

రాజ, సేవక, లోకనీతులు.

బద్దిభూపాలుఁడు.

మొదటికూర్పు 500.

పిఠాపురము

శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1917.

పీఠిక.

ఈగ్రంథము బద్దెన్నయను పూర్వకవి వ్రాసియున్నాఁడు. ఈకవి నకుఁ బూర్వుఁడని చరిత్రజ్ఞులయభిప్రాయము. ఈతఁ డారువేలనాఁటికిఁ త్వము చేసిన బద్దెభూపాలుఁడని విజ్ఞులు తలంచుచున్నారు.

ఈతని కవితారీతియు, భావసంపదయు, భాషాసౌకుమార్యమును జదివి కులు సంతసింపవలసినదే. ఈతఁడే సుమతిశతకమును వ్రాసినవాఁడని కానొకరనుచున్నారు. ఇదివఱ కీగ్రంథము చాల పాఠభేదములతోఁ పోయిన ప్రతియొకటి ముద్రింపఁబడినది కాన్పించుచున్నది. అందుఁ బ్ర భాగము లేదు. ఇంతయుత్తమగ్రంథ మట్లుండుట కిష్టములేక యీప్రతి ంచితిమి.

ఈగ్రంథము మాకుఁ జిక్కినప్పటికే ప్రథమాధికారము లేదు. ఇది సర్వ వస్థానమునఁగల వైష్ణవులయింటిలో దొరకిన ప్రాచీనప్రతి ననుసరించి ంచితిమి.

ఈపాఠము సవరించుటలో సాయపడిన (1) పానుగంటి లక్ష్మీనరసింహ వుపంతులుగారు (2) కూచి నరసింహముపంతులుగారు (3) పురాణపండ ల్లయ్యశాస్త్రిగారు (4) ఓలేటి పార్వతీశముగారు మానిలయమువారికృతజ్ఞ నఁ బాత్రులు.

రెండవముద్రణముతో విపులమైనపీఠిక వ్రాయింపఁదలఁచి, యింతతో మించుచున్నాము. పూరణభాగములు కుండలీకరించితిమి. పుటక్రింద న్నయక్షరములతో మాతృకయందున్నమాట లున్నవియున్నట్లు వేసితిమి. ద్ధిమంతులు కవిహృదయమును సమీపింప సాయపడఁగలవని యట్లొనర్చితిమి. ల్లే యముద్రితగ్రంథము లేరైన పంపిన ముద్రించి వారికి గ్రంథోపయోగము బట్టి కొన్నిప్రతు లొసంగుచుందుము.

చెలికాని లచ్చారావు,
సంపాదకుఁడు.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

బద్దినీతులు.



రాజనీతిప్రకరణము.



శ్రీరామారమణీయు న
మారామారమణు వాగ్రమాహృదయేశున్
గౌరి మురారిఁ బురారి న
ఘారి హృషీకేశు నీశు నజుఁ గొల్తు మదిన్. 1

క. రాజవరమకుటమణిగణ
పూజితపదయుగుఁడ హేమభూభృద్ధైర్య
భ్రాజితుఁడ బద్దనాఖ్యుఁడ
రాజోచితనీతు లొప్ప రచియింతుఁ దగన్. 2

చ. నయమునఁ గాని భూమిప్రజ నమ్మదు,నమ్మినఁ గాని యర్థసం
చయమును దంత్రవృద్ధియును సాగదు, సాగినఁగాని శత్రులన్
బయికొని యోర్వరాదు, రిపుపక్షమణంగినఁ గాని భూమియ
క్షయముగ నేలరా దనిరి కార్యచతుర్ముఖ బద్దిభూపతీ! 3

క. న్యాయము ప్రజ పెక్కువకు ను
పాయము, ప్రజకల్మి సిరి కుపాయం బగుటన్
న్యాయమె భండారము నర
నాయకులకు నండ్రు కీర్తినారాయణుఁడా! 4

క. మేదిని కనురాగము సం
పాదించి కృతార్థుఁ డైనపతికిని విషయా
స్వాదన భూషణ మగునప
వాదము పెరపతి కుదారవైలోచనుఁడా! 5

క. పత్ని ధరిత్రియ పురుషులె
రత్నము లెపుడును; బురంధ్రిరత్నములు శిరో
రత్నము లవనీపతులకుఁ
బత్నులె? రత్నములె? పరగ బద్దనరేంద్రా! 6

క. ప్రజఁ దల్లి పెంచువిధమునఁ
బ్రజలం బతి పెంచు నదియె, పదపడి తల్లిన్
బ్రజప్రోపు సందియము, పతి
ప్రజప్రో పది నిక్కువంబు బద్దినరేంద్రా! 7

క. నమ్మి ప్రజ మూఁగు బొంకమి
నమ్మికకును సాక్షి గాఁగ నరపతి దనవా
కిమ్మయి నడపుచు లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా! 8

చ. గనులు కృషిప్రపంచ మరికప్పము సుంకము గోకులంబు నం
దనవనముల్ జలస్థలపథిస్థవణిక్క్రియ దుర్గరక్షణం
బనఁగలయిన్నిమార్గముల నర్థము రోయక కేవలంబ కా
పున పాలియించు రాజుసిరిపొందునె? రాజమనోజభూభుజా! 9

క. జనపతి తనప్రజభారము
తనముఖమున నడపికొనక తక్కనఁ బాలియం
డిని చెరుపు రతనియిల్లును
జనువారును బ్రజ నరేంద్రచతురాననుఁడా. 10

క. అనుజులు తనుజులు గురుజను
లనుఁగులు బంధులు ప్రధాను లని సిరిపొత్తిఁ
జనుఁగాని యాజ్ఞపొత్తిఁ
జన దధిపతికిల్ వివేకచతురాననుఁడా! 11

క. సకలవ్యసనికిఁ జుట్టము
నకు మంత్రికి నిష్టభృత్యునకు నజ్ఞకు నో
జ్ఞకు బోటుకానికర్థా
ధికమిచ్చుట చనదు నయగతిల్ బద్దినృపా! 12

క. సాధింపఁ గడిది శత్రుల
సాధించినఁ బతికి వృథ, నిజక్షితి జనులల్
బాధించుకంటకులఁ బరి
శోధింపనినాఁడు నన్నచోడనరేంద్రా! 13

క. క్షితిజనులకుఁ బరిజనులకు
సతతముఁ బ్రగ్గడను జూపు చనదు ధరిత్రీ
పతి ప్రగ్గడయై ప్రగ్గడఁ
బ్రతిహస్తునిఁ జేయవలయు బద్దినరేంద్రా. 14

క. అతిమహిమోన్నతియును సం
పతియును సత్యర్థమార్గభారనిమగ్న
స్థితియును దంత్రము మంత్రికిఁ
బతి యిచ్చుట నీతి గాదు బద్దినరేంద్రా. 15

క. మానుగ భూపతి యుపశమ
హీనుఁ జెలిం జేసి మంత్ర మెఱిఁగించుట య
జ్ఞానము పతి పతితునకును
శాసన మిచ్చినవిధంబు బద్దినరేంద్రా. 16

క. వక్రుని బలి యన్యోపా
యక్రియలను జక్కఁజేయునది దానను ని
ర్వక్రంబు కాని తుద దహ
నక్రియ తథ్యంబు కీర్తినారాయణుఁడా. 17

క. క్రూరుఁ బ్రజ విడుచు, నోడఁగ
జేరదు సౌమ్యునకుఁ గాన నృపతి ప్రజను సా
ధారణరూపంబున నయ
భారకుఁడై మెలఁగవలయు బద్దినరేంద్రా. 18

క. పరశక్తియు నిజశక్తియుఁ
బరికింపక తొడరు టెల్లభంగమునకుఁ బ
ట్టౌరులం దన్ను నెఱుంగుట
పరమజ్ఞానంబు పతికి బద్దినరేంద్రా. 19

క.*బలవర్గము సామంతుల
బలమున దుర్గలము గన నృపాలున కొప్పుఁ
బలిమి, పెరనృపతి కాజ్ఞా
బలసంపద యెంతదవ్వు బద్దినరేంద్రా. 20

క. స్ఫురితరుచిరత్నచామీ
కరవీజనధారణములు(1)గా వొప్పునకుం
బరివారము మెయిలక్ష్మియు
నరపతులకుఁ దొడవు కీర్తినారాయణుఁడా.

క. స్వాయత్తుఁ డుత్తముండు ప
రాయత్తుం డైన భూతలాధీశునకున్
స్వాయత్తుకన్న మేలుభ
యాయత్తుం డండ్రు దశదిశాభరణాంకా.

క. పరికింపనీతిమార్గము,
నరపతులకు నెల్ల బహుజనద్వేషముగా
దొరకొని యెడిలాభంబులు
పరిహారణీయంబు లండ్రు బద్దినరేంద్రా.

(1) కారణములు. * తలవర్గము.

క. ఇది దేశం బిది కాలం
బిది యాయం బిది వ్యయంబు నిది సంపదనా
కిది శక్తి యనువిచారము
వదలమి మతి పతి కుదార వైరోచనుఁడా. 24

క. పదను దొరకొనుఁడుఁ జెచ్చెర
వదలక వెదవెట్టు హాలికవర్గముకరణిం
బదను దొరకొనుఁడుఁ జెచ్చెర
వదలక కార్యంబుఁ దీర్పవలయుఁ బతికిన్. 25

క. భూపగుణ మల్గి చెఱుపఁగ
నోపుట, కరుణించి మనుపనోపుట, జడుఁడై
కోపప్రసాదగుణములు
చూపనిపతి పతియె? మన్నెచోడనరేంద్రా. 26

క. కోపప్రసాదములలోఁ
గోపము చూపుమఁ బ్రసాదగుణ మేయెడలన్
జూపనినృపతిం గొలిచిన
పాపమునకు మేర యెద్ది? బద్దినరేంద్రా! 27

క. తాను దయఁ బెద్దమవిచిన
మానిసిఁ బతి తగినయెడల మన్నింపమి య
జ్ఞానము తనమనువు గజ
స్నానం బగుమీఁదఁ గీర్తినారాయణుఁడా. 28

చ. నవసినవారి, బ్రిస్తవమునన్ మృతిఁ బొందినవారివారి, నా
హవముఖవీరులం, బనులయందు బ్రజల్పుల, వేరులేనిబాం
ధవుల, వివేకులం బుధులఁ, దప్పనికాపుల భక్తియుక్తులన్
ధ్రువముగఁ బ్రోవలేని నృపతుల్ కుపతుల్ పరవక్షభైరవా.

క.*తనకెక్కుడనుండియు ద
క్కనిభృత్యుల మనిపి చెరుపఁగావలదు ప్రియో
జనమునకుఁ దగినమేలి
చ్చునది నరేశ్వరుఁడు నన్నెచోడనరేంద్రా. 30

క. మనుపఁ గొఱయేని జీతము
తనియఁగ నిచ్చునది యెంతదయ గలిగియు నే
రనివాని నెఱతనమునకుఁ
జొనుపుట దుర్నయము నన్నెచోడనరేంద్రా.

క. దోషములేకయు నలిగెడు
రోషాయత్తునకు నెవ్వరును వెఱతురు ని
ర్దోషక్రోధికిఁ బాముస
కీషద్భేదంబుగలదె? (1) యేమిట నైనన్. 31

ఉ. న్యాయముదప్పనానృపతినాఁడు సమస్తముఁ బాడు, సజ్జనుల్
వాయుడు నూరువాడు, కులభామినిపాయును నిల్లువాడు, లేఁ
బ్రాయపురూపసంపదలు వాయుఁడు దేహము వాడు, ధర్మముల్
వాయుఁడు మూఁడులోకములుఁ బాడగు నన్ననగంధవారణా.

(1) కీషద్వేషంబుగలదె; ద్వైషమ్యము న్నై. * కెక్కటినుండి.

ఉ. మండలనాథునాజ్ఞకు సమస్తజనంబులు నోడి పాడిమై
నుండక మేరఁదప్పి బలియుం డబలుర్ మననీక పెద్దమీ
నొక్కండికమీనుమ్రింగుక్రియఁగ్రొవ్వునఁజంపుచునుండెనేనియ
మ్మండల మేల నిల్చుమతిమంతులకున్ బరపక్షభైరవా. 34

చ. వెరవరిగానివాని కడువేసరుచుండెడువాని, మాటలన్
నరసుఁడుగానివాని, మతిచాలనివానిని, లంచమిచ్చినన్
బొరసినవానిఁ, బోవునెడఁబొద్దులువుచ్చినవాని, భీతునిన్,
బరుసనివాని, రాజు పనిపంపుటకీడు వివేకభూషణా. 35

క. నేరమి [దొడరినదిద్దఁగ
నేరకయుం] డెడి విరక్తనృపతిని గొలువం
దూరస్థులు గాకుండెడి
వారలు దుర్మతు లుదారవైరోచనుఁడా. 36

. రాజుల నతిక్రమింపఁగ
భూజనులకు భయము పాడిబొరయకయుండన్
రాజులు వెఱతురు గావున
రాజులకుం బాడి రాజరాజమనోజా. 37

అలుగుచుఁ జెరుపఁగనయ్యెడు
కొలఁది విచారింప కెత్తికొని యొరులకుఁ దో
సలుగుట తన కలుగుట యా
యలుకయ నిధనంబు దశదిశాభరణాంకా. 38

ఉ. వారనియల్కఁ జేసి బలవంతుఁడు (1)పైకొని విగ్రహించినన్
దూరముపోవుటొండె వినతుండయి వానినచొచ్చుటొండెఁగా
కీరసమెత్తికోల్ మతివిహీనత నేనుఁగుతోడఁ దా వెసన్
బోరుట; నీతిమార్గ మిది భూనుత రాజమనోజభూభుజా. 39

క. ఎందును గార్యవిచారము
డెందము గలవాఁడె తీర్పు డెప్పరమైనన్
డెందము గలఁగదు గావునఁ
బందకు మతిపుట్టదందుఁ బద్దిన రేండ్రా. 40

క. అప్తు నవివేకి నొల్లర
నాప్తుని విద్వాంసు నొల్ల రార్యులు మంత్ర
వ్యాప్తికి మంత్రి వివేకియు
నాప్తుఁడుఁ గావలయు దశదిశాభరణాంకా. 41

క. ఆప్తు లెఱింగిన, నాప్తుల
యాప్తు లెఱుంగుదురు తత్తదాప్తశ్రవణ
ప్రాప్తమగుచుండుఁ గావున
నాప్తపరంపరను మంత్రమవియున్ బతికిన్. 42

క. ఆద్యావస్థనె రిపులను
ఛేద్యుల జేయు(నది) తడవు సేయుటయు(2)నఖ
చ్ఛేద్యము ముదిరి కుఠార
చ్ఛేద్యం బగు(నండ్రు) రాజసిద్ధాంతవిదుల్. 43

---

(1) పైదను. (2) సిద్ధయా పియునఖ.

క. ఆయంబు వ్యయము నొడిచిన
శ్రీయగు, సమమైన దళము చెడకుండు, వ్యయం
బాయమును నొడిచెనేనియుఁ
బాయదు పేదఱిమి సార్వభౌమునికైనన్.

క. నోసితనవలన దెందము
గాసిల్లినవానిఁ బెట్టఁగావగవక తా
నాసన్నవర్తిఁ జేయుట
మోసము పతికండ్రు సిద్ధముగ బద్దినృపా.

క. పతికంటె సబల వసుమతి;
సతి పతి లేకున్నఁ జెడుట స్వల్పమె, ధాత్రి
పతిలేనినాఁడు సద్య
శ్చ్యుతి వసుమతి కండ్రు నన్నెచోడనరేంద్రా.

క. నాయకవిరహితమును బహు
నాయకముఖ్యమును బాలనాయకమును స్త్రీ
నాయకమై(1) చెడు సిరి నర
నాయకులకు నండ్రు కీర్తినారాయణుఁడా.

క. పరద్రోహకథామోదము
పరపీడోత్పాదనంబు బలిమిఁ బరస్త్రీ
హరణము సుఖముగ మనుపతి
పరమోత్పాతంబు ప్రజకు బద్దినరేంద్రా.

(1) నాయకమునఁ జెడు.

గద్యః—ఇది శ్రీలక్ష్మీవల్లభపాదపద్మారాధన
కమలాప్తకులపవిత్ర సన్ననగంధవారణ
రాజమనోజ రాజాంక బద్దెనాఖ్య
ప్రణీతంబైన నీతిసారంబందు
రాజనీతిప్రకారం బన్నది
ద్వితీయాశ్వాసము. *

శ్రీ శ్రీ శ్రీ



* ప్రథమాశ్వాసము లేదు. పోయినది. తక్కిన రెండుప్రకరణముల చివరను "ఆశ్వాసము" నకు బదులుగా "అధికారము" అనియున్నది. ప్రథమాధికారమునఁ గవివంశవర్ణనాదు లుండనోపును.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

బద్దినీతులు.

సేవకనీతిప్రకరణము.

శ్రీశర్వీభూషిత(1)వి
ద్యాతిశయోన్నతుఁడ బద్దెనాఖ్యుఁడ బుధసం
ప్రీతమనస్కుఁడ సేవక
నీతులు వివరింతు సభ మనీషులు మెచ్చన్. 1

క. పనివినఁ గొలువవలయును
బనివినఁడే తనకుఁ దానఁ బనివినవలయున్
బనివిననిన్నృపతిఁ గొల్చిన
మనుఁజుడు మనుజాధముండు మహిబద్దిన్నృపా. 2

క. ధాత్రీకుటుంబకత్వజ
గతాత్రిణనిసర్గమతులు గావున శుద్ధ
క్షత్రియు లుండఁగ నొరుల న
పాత్రుల నమ్మరు రె బుధులు బద్దినరేంద్రా. 3

ఉ. అమ్మగనాప్తుఁడయ్యుశుచియయ్యుమహాహితుడయ్యుఁబంచినన్
జొచ్చెరఁ గ్రిచ్చకాఁగ పనిసేయఁగనోపియు విద్యగల్గియున్
మెచ్చఁగ నర్థమిచ్చియును మిక్కిలి బీరము గల్గియున్ భటుం
డిచ్చ యెఱుంగఁడేని పతి కేవయుగున్ బరపక్షభైరవా. 4

(1) తిన్వానిభూసుత.

క. పతి కలిగి తానె పొలియును
పతి నలిగించియును దానె భంగమునొందన్
బతి మతమె కాని భటునకుఁ
బతితో నాగ్రహము చనదు బద్దిన రేంద్రా. 5

క. పతి యిమ్మె కాని భృత్య
ప్రతతికిఁ దనయిమ్మచనదు పరుసని కార్య
స్థితి యిమ్మె కాని భూతల
పతికిన్ దనయిమ్ము సనదు బద్దిన రేంద్రా. 6

క. నరపతి ప్రస్తవమునఁ దన
(1)పరిభవమునఁ దక్క నొందుపట్లను సేవా
పరులకు నిజాత్మరక్షా
పరతయ రమణీయమండ్రు బద్దిన రేంద్రా. 7

క. ఆలిని భృత్యునిఁ దగ దయ
నేలినపతి పెద్దయ(గును); నేర్పఱి(యింటన్) (2)
మాలుదు రతడొల్లనినాఁ
డాలూర్వశియైన భృత్యుఁ డర్జునుఁడైనన్. 8

చ. అఱమరలేక చెడ్డరొడ నక్కఱవిచ్చినయట్టిచుట్టమున్
తఱిఁ దగనీనిచోట నుపతాపముసేయక కూడుకోమలిన్
నెఱయఁ గ్రమక్రమంబెఱిఁగి నెయ్యముఁజేసినయట్టిభూపతిన్
మఱతు రె కోటిజన్మముల మానగుణోన్నత బద్దిభూపతీ. 9

(1) పరిరంభము. (2) నేర్పరికంటెన్.

క. దొరతనము వలయునొందెను(1)
సిరివడయఁగవలయు నృపతిచే భృత్యునకున్
(2)దొరతనము సిరియు వెలిగా
నరపతి తలమొఱుక మంద్రి నయతత్వనిధీ. 10

క. కెలనము సేసియు నవసియుఁ
గొలిచినఁ గొదవట్లయేనిఁ గువలయ(పతిదా)
కొలువేల యుత్తరోత్తర
ఫలసారమె రాజసేవ బద్దినరేంద్రా. 11

ఉ. జీవితమీఁదు, మఱఁగడఁపఁజేసినవృత్తిఁ గ్రమక్రమంబునన్
బోవగఁజూచుఁ, దేజమునఁబుట్టెడులాభము దప్పఁజేయు,(4) స
ద్భావము బొంకుగాఁ దలఁచుఁ, బాయక నేరమె రోయుఁగావునన్
సేవకులన్ విరక్తనృపుసేవ విపజ్జలరాశిముంపదే. 12

క. సతియును బతియును జెలియును
వితథంబుగఁ బలికిరేని విడువఁగవలయున్
సతియుఁ దిలోత్తమయైనను
బతి యింద్రుండైనఁ జెలియుఁ బ్రాణంబైనన్. 13

చ. వెడమతియై యుదారగుణవీరగుణంబులు బీజమాత్రమే
ర్పడినను నీగిపోటుఁ గఱపందగు, దానగుణంబు లోభికిన్,
బాడవఁగ నోడుభీతునకు బుద్ధిగ నెవ్వఁడు చెప్పుచుండఁగాఁ(5)
దొడరినమంత్రి తాన పగతుండగు నన్నగంధవారణా. 14

(1) దొరవడయవలయునొందెను. (2) దొరయును. (3) పతులన్ గొలచేల.
(4) దప్ప XX; దవ్వుసేయు. (5) బుద్ధిగ నెప్పును నొప్పుచుండఁగా.

క. చనవున బలిమిని మదమున
జనపతి తమ్ములఁ దదాప్తజనముల నెడఁగా
మను మంటెడు ప్రగ్గడకును
మును మెలఁగిన మెలకువకును ముప్పగుఁబదపఁ. 15

క. నరపతిలక్ష్మీవిద్యా
పరిణతి, చతురులకు వీరభటులకు సేవా
పరులకుఁ దక్కఁగ దక్కె
న్వారికి నగోచర ముదార వైరోచనుఁడా. 16

క. చేరి తన చెలులుఁ జుట్టలుఁ
గోరి యభీష్టములు వంచికుడువనిసిరి ని
స్సారము నిరర్థకంబు వి
*చారింపఁగ నెపుడు దశదిశాభరణాంకా. 17

క. తల వెండ్రుకలందఱుచు
ట్టలుఁ దోఁతురు లక్ష్మిఁద్రోఁచుటయుఁ బాయుదుఁ; దోఁ
బలుకరుగావున లక్ష్మీ
లలనయు చుట్టంబు మనుజులకు బద్దినృపా. 18

చ. సిరిగల(చోటమేనఁ దనజీవముఁగల్గినచోటఁ గాలముల్)
దిరుగనిచోటఁ దేజమెడఁద్రోవ్వనిచోటను దుః‡సంఘముల్
పొరయనియట్టిచోటఁ దగఁ బుద్ధి దలంచి పరోపకారముల్
తిరముగఁ జేసికాక యపితీఱినఁజేయను ధాత శక్యమే. 19

* పరికింపఁగ. ‡ దగ్ధసంఘముల్.

ఉ. దానగుణంబ యెన్నఁగఁ బ్రధానగుణంబది మున్న గల్గినన్
గాని విశిష్టమై పురుషకారము నిల్వదు లోభి[నాఁగఁజ
న్నేసి]యశంబు[సత్త్వముసహిష్ణుతయున్ విభవంబువిద్యయున్
మానము బీరమున్ దనువు మన్ననయున్] వృథబద్దిభూపతీ.

క. తగఁ బ్రోచువాఁడె జనకుఁడు
తెగఁబల్కినవాఁడె వెత్తి ధీరుండై యి
మ్ముగ మనుచువాఁడె చుట్టము
జగమున నరులకు వివేకచతురాననుఁడా. 21

చ. ధరణిపుఁ డాజ్ఞచే నరుఁడు దైవముచే దయివంబు మర్త్యుచే
సురతము ప్రౌఢచేఁ బలుకునూనృతిచేఁ గులమాత్మవేదిచేఁ
బరు లుపకారిచేఁ గలిమి బంధులచే దొర ధర్మబుద్ధిచేఁ
బురుషుఁడు తాల్మిచేమహిమపుణ్యముచే వెలయున్ యశోనిధీ.

ఉ. చేతులు వత్సరూపమునఁ జేకొనఁజేసి యభీష్టవస్తుసం
ఘాతము లెప్పుడున్ గురియు కామదుఘత్వశుభప్రసిద్ధి ధా
త్రీతలధేనువుండఁ దగ తీఱమి కన్యుల నాశ్రయించితృ
ష్ణాతురులైనఁ జొప్పడునె యర్థము రాజమనోజభూభుజా. 23

గద్య:—ఇది శ్రీలక్ష్మీవల్లభపాదపద్మారాధన కమలాప్త
కులపవిత్ర నన్నయగంధవారణ రాజమనోజరా
జాంక బద్దెనాఖ్యప్రణీతంబైన [నీతిసారంబు
నందు] సేవకనీతిప్రకారం బన్నది తృతీ
యాధికారము.

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

బుద్ధినీతులు.

లోకనీతిప్రకరణము.

క. భానుకులదీపకుండను
భూనుతవిక్రముఁడ బుద్ధిభూపతిఁ గవిస
న్మానితుఁడ లోకనీతులు
నేనర్థినొనర్తు నధికనిపుణత్వమునన్. 1

క. ఆపద్వినీతులగుదురు
కాపురుషులు పరమపురుషకారగుణుల్ శ్రీ
ప్రాపింపవినీతులగుదు
రాపద్దశకంటె దశదిశాభరణాంకా. 2

చ. పిసిడియ కష్టుఁ, డాజిముఖభీతుఁడె బూతు, కృతఘ్నవృత్తికిన్
విసువనివాఁడె మాలఁ, డవివేకియె చీకు, శఠుండ (1)(దొంగ,)దు
ర్వ్యసనియె కాతరుం, డనృతవాదియె(2)కట్టిడి, మూర్ఖచిచ్చు, ఛాం
దసుఁడె మృగంబు, కొండియుఁడె దాయ, దరిద్రుఁడె వేదు
(3) [రెయ్యెడన్. 3

క. స్థిరమతియనఁగా భువిజను
పురుషునినమ్మునది పెక్కుబుద్ధులమైనా
సరవెల్లిపాడలునూపెడి
(4)నరుపొరుగేమిటికిఁ గీర్తినారాయణుఁడా. 4

---

(1) సోమరివ్యసనియ. (2) కల్లరి. (3) రయ్యెడన్. (4) నరుపొరువేమిటఁ.

క. బలిమికిఁ బాడి తపంబున
కలుగమి, సిరి(1)కోర్పు, విద్యకభిమానము, వా
గ్బలమునకు బొంకువారయమి,
కులమున కాచారమొప్పుఁ గొమరురభీమా. 5

క. హీనునకును బలిమి, పరా
ధీనునకు సుఖంబు, దుర్మతికి రిపుజయము, మ
జ్ఞానికి బరమును, (2)నలిగెడు
వానికి సైరణ యసంభవము బద్దినృపా. 9

క. అలుకయ పగ, సౌజన్యమె
చెలి, (3)మానయ కష్ట, (4)మప్ప సెగ్గము, విద్యా
(5)బలమే శీలము, (6)రాజ్యము
(ఫలమాజ్ఞయ) యందురి (బుధులు) బద్దినరేంద్రా. 7

చ. కులముకుపుత్రుచేఁ, జెలిమికూర్పమిచేఁ, దనయుండుముద్దుచేఁ,
బలుకనృతంబుచే, (7)బిడెముపానముచే, మునిసంగమంబుచే,
వలనుప్రతిజ్ఞచే, దొరవివాదముచే, (8)గుణమొప్పు లేమిచేఁ,
గలిమిమదంబుచేఁ, మది వికారముచేఁ, జెడు బద్దిభూపతీ. 8

క. కులమాచారమె చెప్పును
గలిమి శరీరంబె చెప్పుఁ గలవిద్యలు దాఁ
బలుకుబడి చెప్పుఁ గూరిమి
కొలఁదులు కూటంబె చెప్పుఁ గొమరురభీమా.

(1) కొప్పు. (2) కొలిచినవానికి. (3) మానుట. (4) ముప్పు. (5) బలమయు. (6) రాజ్ఞ. (7) సెలఁత. (8) మొప్పు.

క. జూదము, సహాగృవాసము,
వాదము, కరిసనముపొత్తు, వడ్డియు, దోడరన్
గాదములోనను విరసో
త్పాదనకారణములండ్రు బద్దినరేంద్రా. 10

ఉ. పట్టము లంచముంకువయు వైద్యముజోస్యమునోజ్జకూలియున్
జట్టియుబొట్టకూలియును (1)జాగము భోగముపన్నిదంబు(2)చే
పట్టుటయున్ (3)గవిత్వమును పన్నును సుంకము నాడిగోలు నే
పట్టునఁగోలుపోయి తరివాసినఁ జేరదు బద్దిభూపతీ. 11

క. పరిభవము దొడరు నెడలను
సురతమునన్ దక్క నెల్లచోఁ బురుషున కా
భరణము సైరణ, సతికా
భరణము లజ్జాగుణంబు బద్దినరేంద్రా. 12

క. దొరలేనివానివిద్యయు
దరిద్రుమహిమయును మూర్ఖుతపమును పాడిన్
బొరయనిరాజ్యము మిగులన్
బరికింప నిరర్థకములు బద్దినరేంద్రా. 13

క. ఒరుని ల్లరిగెడుకాంతకు
వరపున కనురక్తయైన వనితకు విషయా
తురలై (4)క్రుమ్మరు సతులకుఁ
బరిభవములు వచ్చునండ్రు బద్దినరేంద్రా. 14

(1) సాగము. (2) చేపట్టలమున్. (3) కవీంద్రులును. (4) క్రిమ్మరు.

క. సందియము లేమి వ్రాలకు
సందము; పురుషానుకూల యగుట కులస్త్రీ
కందము, మగవానికి నిజ
మందము, మరియాద పతికి నందం బెందున్. 15

ఉ. సున్నము లేని వీడ్యమును జూడఁగ రంజన లేని వేశ్యయున్
వెన్నెల లేని రాత్రియును వేదము శాస్త్రము లేని విప్రుఁడున్
జన్నులు లేని జవ్వనము చంద మెఱుంగఁగ లేని కావ్యమున్
మన్నన లేని రాజ్యమును మానుగనొప్పదు బద్దిభూపతీ. 16

క. సిరికి రుచి శైత్యంబా
హారమునకు వేఁడి రుచియు సంగజకేళిన్
దారుచి యనుకూలస్త్రీ
సారంబగు చెలిమిరుచి రసజ్ఞులకెల్లన్. 17

ఉ. తక్కువ పేదవాని తగుదానము దానము, (1) పెద్దదారిలో
నెక్కటిబూని యగ్గలిక నేగు చలంబు చలంబు, పోరిలోఁ
బెక్కువిధంబులం బొడుచుబీరము బీరము, రాత్రియేకతం
బొక్కనియాలు పైఁబడిన నొల్లనిశౌచము శౌచ(2)ముర్వరన్.

క. నృపదార నిరీక్షణమును
నృపదాసీ సంగమంబు నృపనయవిద్యా
నిపుణు లాడంబడ, రెన్నఁడు
నపయశములు గాన దశదిశాభరణాంకా. 19

(1) పెద్దవారిలో. (2) పర్వము.

ఉ. ఒరుసతితోడి కూటమియు నుత్తముతోడి విరోధమున్ మహా
సరపతితోడి హాస్యమును నాగముపై శయనించి నిద్రయున్
గురుల కవజ్ఞగాఁబలుకు క్రూరులనాప్తులఁ(1)జేసికొంటయున్
మరణము(2)దెచ్చు శీఘ్రగతి మానగుణోన్నత బద్ధిభూపతీ.

చ. పలువురతోడి విగ్రహము బాంధవవర్గముతోడి గర్వమున్
గులసతితోడి పోరు కడుక్రూరునితోడి సఖత్వమున్ మహా
(3)బలయుతుతోడి రావు పరభామలతోడి రహస్యభాషలున్
దలఁపఁగ హానికార్యములు తప్పవు సన్నగంధవారణా. 21

క. రిపుపొత్తు పాముపొత్తును
గపటుండగు విప్రుపొత్తు గడుసరిపొత్తున్
విపరీతభార్యపొత్తును
నెపమునఁ దా విడువకున్న నేరమువచ్చున్. 22

క. కడఁగి యగోచరవస్తువు
వడయుదునని కడుఁబ్రయాస పడఁదొడఁగి జడుం
డెడపని మనోనువేదనఁ
బడు గీడ్పడుబేలనాఁగఁబడు నిడుమఁ బడున్. 23

ఉ ఏనుఁగుదోమఁజేయు,గుణహీనుగుణోన్నతుఁజేయు,సింహమున్
బూని యజంబుసేయు, మగపొల్లబరాక్రమశాలిఁజేయు, స
న్మానుని హీనుఁజేయుఁ గడుమందునిఁ జాలవివేకిఁజేయుఁ,దాఁ
గాన ధరిత్రిదైవమును గాదనరాదు వివేకభూషణా. 24

---

(1) జేయువారికిన్. (2) వచ్చు. (3) బలియురి.

క. చెడినట్లయుండి మనుదురు
చెడని తెఱంగుననునుండి చెదుదురు మనుజుల్
చెడితినని (1)వగను జెడనని
(2)కడువీగును జెందఁ జెఱుకగల మనుజుఁ డిలన్. 25

క. ఒనరఁ బురాకృతఫలమున
కనురూపము చిత్తవృత్తి యగుటను కర్మం
బనుసూది పిఱుఁద దారై
చనుమతి, దనవశముగాదు సర్వజ్ఞునకున్. 26

క. ఎట్టిది పురుషుపురాకృత
మట్టిదమతి సంభవించు నట్టిరచెలులున్
జుట్టలు నగుదురు కర్జం
బట్టిదవర్తిల్లు కడఁక యట్టిదపుట్టున్. 27

చ. కరిసన మొప్పఁజేసి కడకన్ నృపుఁగొల్చిన జూదమాడినన్
ఉరిసిన(3)విల్లుదోసి పరదేశముఁబోయిన విద్యగల్గినన్
సిరి దనపూర్వజన్మమునఁ జేసినయంతియకాక కల్గునే
పొరలిన మిట్టిపడ్డఁ దలపోఁతలువోసిన వెచ్చనూర్చినన్. 28

క. దుష్టజన (4)నిగ్రహంబును
శిష్టపరిపాలనంబుఁ జేసినపతికిన్
దృష్టము (5)గానఁగఁబడదా
దృష్టము సాధింప నొండు (6)దీక్షలవేలా? 29

---

(1) వగవ. (2) విఱ్ఱవీఁగఁడె. (3) ధాత్రి. (4) నిగ్రహంబు. (5) గానగుమతియదృష్టము. (6) దీక్షలదేవా.

వేదముకంటె విద్య మురవిద్విషుకంటెను వేఱదైవమున్
జాదులుకంటెఁ బువ్వులును జాహ్నవికంటెను బుణ్యతీర్థమున్
సోదరుకంటెఁ జుట్టమును జూదరికంటెను బాపకర్ముఁడున్
లేదనుకంటెఁ (1)పాపమును లేదు మహిన్ బరపక్షభైరవా. 30

ఉ. శ్రీవిభుఁ డైనబద్దెవిభు చేసిన (2)నిస్తులనీతిసారము
క్తావళి శిష్టలోకహృదయప్రియమై యలరారుఁగాత యిం
దీవరగర్భుఁడున్ హరియుఁ దేజమెలర్పఁగఁ జంద్రసూర్యులున్
దేవగణంబులున్ బుధులు దిక్పతులున్ గలయంతకాలమున్.

క. ఖ్యాతిగ బద్దెన చెప్పిన
నీతియ కడునొప్పు సకలనీతులలోనన్
భాతియొనర్చుచు భువిలోఁ
బూతనుబుద్ధియు యశంబుఁ బుణ్యము (3)నిచ్చున్.

గద్య:- ఇది శ్రీలక్ష్మీవల్లభపాదపద్మారాధన కమ
లాప్తకులపవిత్ర నన్నసగంధవారణ రా
జమనోజరాజాంక బద్దెనాఖ్యప్రి
ణీతంబైన (4)నీతిసారంబందు
లోకనీతిప్రకారం బన్నది
చతుర్థాధికారము.

(1) దాపమును. (2) నిధుల. (3) గల్గున్. (4) నీతిసాగరంబు.

1 (Eyr sore.)

Do

II

[illegible]

ఇట్లు

కార్యదర్శి, శ్రీ రామవిలాస గ్రంథనిలయము.

[illegible]

తయారగుచున్న గ్రంథములు.

[illegible]